
దసరా పద్యములు

శ్రీరస్తు



దసరా పద్యములు

ఇయ్యది,

నిష్ఠల వేంకటసోమయాజిచే రచియింపబడి

పరిష్కరింపబడియె.

వేంకటేశ్వర ప్రింటింగువర్క్సు,
అనకాపల్లి.

1918

వెల ఒక అణా.



శ్రీరస్తు.

దసరాపద్యములు

—॥ శ్రీ వేంకటేశ్వర స్తు. ॥—

శ్రీ వేంకటేశ్వరా చిన్మయాకార
పాలితమునిజాల వరరమాలోల
భక్తకల్పద్రుమా ప్రకటశుభనామ
పరమపావననామ ప్రణవోద్ధామ
రాక్షసారివిరామ రణరంగభీమ
నిఖిలసజ్జనకామ నీరదశ్యామ
అలమేలుమంగేశ యఖిలభువనేశ
దండమ్ముగొనుమునీ దండసంరక్ష
పాలింపవేమమ్ము పక్షీంద్రగమన
శరజాభనేత్ర సత్కరుణాసముద్ర ॥జయా॥

— గణపతి.

శ్రీపార్వతీపుత్ర శ్రితలోకమిత్ర
పరమపావనగాత్ర భవ్యచారిత్ర
రాజీవదళనేత్ర రాజసత్పాత్ర
నీకుమ్రొక్కెదనయ్య నిండువేడుకను
ఏకదంతానీక నేకదండములు
మోదకప్రియమాకు మోదంబుతోడ
కార్యవిఘ్నములేమి కలుగకుండంగ
కరుణించికాపాడు కరిరాజవదన
పప్పుబెల్లములుమా పాలగలిగించు
గొప్పనాథసహాయా గుహునకిష్టుంప ||జయా||

— సరస్వతి. —

పద్మసంభవురాణి పరమకళ్యాణి
అమరుపల్లవపాణి యలినీలవేణి
పుస్తకాంచితపాణి పూతగీర్వాణి
కామరూపిణిహంస గమనభద్రాణి

వాణిమావాక్కుల స్వాములుమాయమ్మ
నిన్నువూజింతుమో నీరజాతాక్షి
దేవకార్యార్థమె దేవినీవెపుడు
సాహాయ్యపడుదువు సంబరమ్మునను
మాయందుదయయుంచి మాపాలగల్గి
సకలవిద్యలునేర్పి సాదరంబుగను
పంచిపెద్దలజేసి పేరొందజేసి
ఆయురారోగ్యంబు లర్థమతార్థములు
కడగానరాకుండ గరుణింపవమ్మ
బాలురమగుమమ్ము పాలింపవమ్మ ॥జయా॥

—♦దమయంతి.

భీమావనీనాథు ప్రియపుత్రియైన
దమయంతినలుడను ధరణీశునకును
పత్నియైసకల సంపత్తులనిమించి
సంతానవతియయ్యె నంతాత్మవిభుడు
పుష్కరుండనునొక్క భూపాలుతోడ
పాచికలాడితన వైభవంబెల్ల

నోడెనుదమయంతి యుర్వీశుతోడ
నడవులకేగికడు యిడుమలంబడియు
కలిదోషహరమగుడు కాంతుడంతటను
మరలపుష్కరునితో పాచికలనాడి
కైకొనియెరాజ్యమ్ము ఘనసంపదలను
అంతదమయంతి తనయాత్మేశుగూడి
సురుచిరానందసం భరితయైయుండె ॥జయా॥

—సావిత్రి—

బుధులారవినుడియీ భూమండలమున
భామినీమణులందు బరమకళ్యాణి
సుగుణసంపత్తిచే శోభిల్లునదియు,
పతివ్రతాతిలకమై ప్రబలుసావిత్రి
పతియల్పజీవియు భాగ్యరహితుడును
పదహీనుడుఘోర వనవాసియనియు
వినిబంధులెంతచెప్పినను తావినక
పరిణయంబాయె సత్యవంతభూపాలు

నిరతంబుపతిభక్తి నిష్ఠతో నెరపు
సత్యవంతునకవసానకాలంబు
డాయంగ బతివెంట నాయింతియేగి
శమనువేవిధముల సన్నుతింపుచును
పతినిక్రమ్మరనుజీవితునిజేయించె
రవితనూజునిమిగుల ప్రార్థించికడకు
మామకు రాజ్యమ్ము మరలనిప్పించె
దృష్టిమాంద్యముబాపి కష్టములుద్రోసి
అత్తమామలకునానందమొనరించె
ఈపుణ్యచరితమ్ము నెవరుచదివినను
విగతపాపాత్ములై వెలయుదురుభువిని ||జయా||

ఉత్తరకుమారప్రజ్ఞలు.

వినవమ్మజననికురు వీరులందఱును
మనగోవులనుబట్టు కొనిపోయిరమ్మ
జనకుడాలమున సుశర్మనువధించి
ఆలనుమరలింప వరిగాడిపోవ

నీకు చిత్రముబుట్ట నేమిసేయుదును.
నేనుపోయినపరుల నిమిషంబులోన
[illegible] దండిశూరుండ
రధ[illegible] సారధి[illegible]లేదు
అట్లున [illegible] పా[illegible]నయింట
[illegible] సైన్యమును
[illegible] బాహుదర్పమున
నాశౌర్యనాస్థైర్య నాపౌరుషములు
గనపరుపగాదగిన కాలంబువచ్చె
గానిసారధిలేని కారణంబునను
భీరునిగతినింట దూఱగావలసె
దుర్యోధనాదియోధు లనేకమ్మునను
ద్రుంచివైతునుజనులు మించిపొగడగను
భీష్మద్రోణాదులను భీతిల్లజేసి
సకలసేనాధిపుల సమయించివైతు
కౌరవుల్ నాతోడ గలహించిరన్న
సర్వేభువనముల్ నాకుసగ్గమును. ||జయ||

— రుక్మిణీకల్యాణము —

శ్రీమహావిష్ణుండు శ్రీకృష్ణయాఖ్య
దేవకీసుతుడగుచు తేజరిల్లగను
శ్రీదేవి రుక్మిణిగ జన్మించె భీష్మ
కుండినభూపాల కుమారితయ్యె
నంతనెలతకు వయస్సంచరింపంగ
జనకుడాదిగ బంధుజనులు రుక్మిణిం
శ్రీకృష్ణునకు పెండ్లి చేయనూహింప
నన్నయా రుక్మి తా నడ్డంబువచ్చి
శిశుపాలునకు పెండ్లి సేతునని పలికె
అనగ రుక్మిణి తన యన్న పలుకు విని
హరియె [illegible] ంటయు
శిశుపాలు [illegible]
పట్టుదలయును [illegible] వసుధామరేంద్రు
రావించి చెప్పి శ్రీ [illegible]
బంపె సందేశమ్ము బ్రాహ్మణుడంత
వెళ్లెనుబోయి గోపబాలునకు

వినిపించెరుక్మిణీ విన్నపంబులను
అంతశ్రీకృష్ణుండు హర్షించిమదిని
రాజులోకంబడచి రాజముఖిగొనగ
జనియెకుండినపురికి సాహసంబునను
ఇంతలోశిశుపాలు డెలమిరుక్మిణిని
తానుపెండ్లాడంగ దలచియేతెంచె
సకలరాజులుచూడ సత్వరంబునను
పక్షీంద్రుశహిబట్టు బరతెంచుకరణి
హరిరుక్మిణింగొంచు నరిగెతనపురికి
శిశుపాలుడంతగడు సిగ్గొందిచనియె
రుక్మికృష్ణునిపై కిరోషిఖరయెరాగ
దనుజారిరుక్మికిం దలమూలగొరిగె
వైదర్భిపెండ్లాడె వాసుదేవుండు
ఈపుణ్యచరితంబు నెవరుచదివినను
నిఖలసంపదలచే నెగడుదురుభువిని ॥జయా॥

ఇలలోనరాజ మహేంద్రమునందున్న
పాలించుచున్నట్టి ప్రభువరేణ్యుండు
రాజనరేంద్రుండు రత్నాంగియనెడు
స్త్రీరత్నమును బెండ్లి చేసికొనిసకల
సౌఖ్యమ్ములను బొంది సంతానరతుడై
కాలకంఠునిగూర్చి ఘనతపము చేయ
లింగడొసంగ సారంగధరుండనపుడు
అంతనాపుత్రుని నర్మిలింబెరుప
జవ్వనవంతుడౌ జనకుడాతనికి
పరిణయముసేయనెంతు ప్రతిబింబములను
పటములందునవ్రాసి పలురాష్ట్రములకు
బంపెను తనకీడైన వనితజూచుటకు
అంతనొకదేశమున నతిరూపవతియు
చిత్రాంగియనుదాని చిత్రపటమ్ము
కనిరాజుమోహించి కపటమునదాని
తానెపెండ్లియాడె తనయు నెసుమాను

ఎలాతికక్రమముగా సారంగధరుని
జన్మనసుగుణముల్ చక్కదనములును
వినివానిగామించి విరహాబ్ధిమునుగు
నంతలోనృపుడు మృగయార్థియైవనికి
నరుగంగసారంగ ధరునిమదిగోరె
నటమంత్రిహితులతో నారాజసుతుడు
ప్రకటమునౌకాళి పథముకేగిరించె
నదియొందుఃగోక చిత్రాంగిసౌధమున
వాత్రిలంగదెలిసికొని పట్టచిత్రాంగి
దాకై సారంగ ధరుడుచిత్రాంగి
వేడుకొనినీకకడు విరహవేదనచే
పొందుగోరగవాడు పొమ్మంచు లేచి
వచ్చిహితులకుచెప్పి ఘననంబుజేరె
చిత్రాంగికోపించి శీఘ్రమునటకే
సుతునపై కొండెము లూటిగాచెప్ప
కోపించియారాజు కొమరునింటట్టి
కాలుసేతులనవని ఖండింపజేసె

అంతనాసారంగు డార్తినొందంగ
ధరణియాతనిపూర్వ చరితమ్ముఁ జెప్పె
ఆలోనమునియొు కండారోదనమ్ము
వినివచ్చిసారంగు వీక్షించికరుణ
గొనిపోయిగడుసమ్మ తినివానిబెంచె
కాలుసేతులునొసగ గాకుమారుండు
తల్లిదండ్రులచూడ తపసిసెలవొంది
వెడలివారలగాంచి వేట్కతోమరల
మునినాధుసేవింప జనుదెంచెవనికి
రాజరుషియెవాడు రాజిలుచుండె ||జయా||

దశావతారములు.

సోమకుడువార్ధిలో శ్రుతులదాచంగ
మత్స్యమైగొనిన శ్రీమత్స్యావతార
సురవీర్తికై వార్ధి జొరికర్పరమున
కుధరమెత్తినయట్టి కూర్మావతార

కనకాక్షుపిలవాధ గ్రోణించెనంచంగ
పందియైపగగొన్న వరాహావతార
భక్తునిబాధించు పసిడికశిపుబట్టి
శిక్షించినట్టినర సింహావతార
బలికల్మి హరియించి పాకారికిచ్చి
పరిణతిగాంచినయట్టి వామనావతార
మునిసుతుడై రాజ మూకమర్దించి
పరిబలిసభార్గవ రామావతార
రఘువంశభవుడవై రావణుజంపి
రాజ్యమేలినరఘు రామావతార
ఖలుప్రలంబాసురుని ఖండించిజగతి
రక్షించినట్టిబల రామావతార
ధరబుద్ధుడవౌచు ధర్మంబునిల్పి
ప్రజలపాలించిన బౌద్ధావతార
కలిదోషమెడలించి కరుణాకటాక్షముల
గాచిదుష్టులజంపు కల్క్యవతార
మేమెల్లనీకీర్తినీ ప్రభావములు

గీ ॥ంతటి మొఘను రక్షింపుమో దేవ ॥జయా॥

దసరాకట్న మివ్వఖ్ఖివారిని యిమ్మనియడుగుట

మండిదొరగారు యేటేటమేము
దసరాకువచ్చిరమ దర్శనము చేయ
పద్యముల్చదువ్రమని పట్టుపట్టెదరు
కట్నమన్నంతనే యట్టెలేచెదరు
బాలురమమ్మిట్లు బాధించమీకు
యేమిలాభంచనో యెరిగింపుడయ్య
అయ్యవారురుమేము అనుదినంబిట్లు
తిరిగితిరిగీకాళ్లు దిగలాగుచుండె
నిలబెట్టమాకేమి నిలువుజీతములు
ముట్టజెప్పెదరయ్య మోమాటమేల
ఉదలచుకున్న మాకీయుడీవేగ
లేకున్నచెప్పడీ మీకుపుణ్యముశ్రీ
కట్నమందక కాని కదలరీగురువు
అట్టెయుంచివమాకు నాయానమయ్య ॥జయా॥

అంగదరాయభారము.

వినుమో రావణ విశదంబుగాను
రక్కసులబరిమార్ప రాజీవభవుడు
దేవేంద్రుడాదిగా దేవతుల్వేడ
నాదివిష్ణుప్రరాము డై యవతరించె
వానిభార్యయగుసీత వరలక్ష్మి సుమ్మ
దానిదెచ్చితివేల తగునెయింకైన
సీతనర్పించియా శ్రీరాముపా
పద్మయుగ్మముకేగి బ్రతుకుమీ బాగ ||జయా||

మొదటిభాగము సంపూర్ణము.

10426